విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాషపై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక
అనంతపురం
శ్రీ సత్యసాయి
5
గురువారం 15 జనవరి 2025

# జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో సంక్రాంతి సంబరాలు





- ముఖ్య అతిథులుగా పాల్గొన్న జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ... ఆయన సతీమణి శ్రీమతి హేమ జగదీష్
- ఆకట్టుకున్న జిల్లా ఎస్పీ గారి ఉట్టి కొట్టడం, గుండాట ప్రదర్శనలు

అనంతపురం , జనవరి 14 (అనంత ప్రభ)
సంక్రాంతి అంటే ఇంటి ముందు అందమైన రంగవల్లులు, పిండివంటలు, చిన్నపిల్లల సందడి ఇవి మాత్రమే కాదు. పండుగ అంటే సంప్రదాయ దుస్తులు. పండుగ నాడు మహిళలు పట్టుచీరల్లో మెరిస్తే.. మగవారు పంచెలతో అదరగొడతారు. ఇది సర్వసాధారణమే.. అయితే ఎప్పుడూ ఖాకీ దుస్తుల్లో ఉండే పోలీసులు పంచెలు కడితే అది కదా అసలు పండగంటే. అనంతపురం జిల్లా పోలీసులు కూడా పట్టుబట్టలు కట్టుకుని సంక్రాంతి సంబరాలు చేసుకున్నారు.

వారు ఖాకీ దుస్తులు వేసినా.. లాఠీ పట్టినా దొంగలకు దడ. నిత్యం ఖాకీ బట్టలతో తీరిక సమయం లేకుండా గడిపే పోలీసులకు పండుగ నాడు కూడా పనే ఉంటుంది. వారికీ తమ కుటుంబ సభ్యులతో కలిసి పండుగ జరుపుకుని ఆనందంగా ఉండాలని అనుకుంటారు. కానీ అందుకు వారికి సమయం దొరకకా అటువంటి ఆనందాలను మిస్ అవుతున్నారు. అయితే అనంతపురం జిల్లాలో పోలీసులు మాత్రం సంక్రాంతి సంబరాలు జరుపుకుని వారి కుటుంబాలతో ఆనందంగా గడిపారు.

గ్రామీణ సంస్కృతికి దర్పణం పట్టే విధంగా సంక్రాంతి సంబరాలు జరిగాయి. జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో నిర్వహించిన సాంప్రదాయ సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటాయి. సంక్రాంతి సంబరాలలో జిల్లా ఎస్పీ దంపతులు ముఖ్య అతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. భోగి మంటలు వెలిగించారు. గాలిపటాలు ఎగురవేశారు. జిల్లా ఎస్పీ గారు గుండాట ఆడారు. ఉట్టి కొట్టారు. ఇలా పలు రకాల సంప్రదాయాల క్రీడలు నిర్వహించారు. అలంకరించిన ఎద్దుల బండి ఎక్కి రైతుల తరహా జిల్లా ఎస్పీ గారు రైతు బిడ్డలా ఎద్దుల బండి తోలారు. పోలీసు సిబ్బంది వేసిన ముగ్గులను పరిశీలించారు. ప్రతిభావంతుల్ని అభినందించారు. పిల్లలకు ఎస్పీ గారి సతీమణి శ్రీమతి హేమ జగదీష్ గారి చేతుల మీదుగా పంపిణీ చేశారు.

ఈసందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడారు. జిల్లా ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలు ప్రశాంతంగా జీవించాలని... ముఖ్యంగా రైతులు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. పోలీసులు తమ విధుల్లో నిత్యం బ్యుజీగా ఉంటారు. ఇలాంటి కార్యక్రమాల వల్ల కాస్త ఉపశమనం కల్గి మరింత ఉత్తేజంతో ముమ్మందు విధులు నిర్వర్తించే అవకాశం ఉందన్నారు. సాంప్రదాయ క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని... అసాంఘిక కార్యకలాపాల జోలికెళ్లకుండా సంక్రాంతి పర్వదినం ఇంటిల్లిపాది సంతోషంగా జరుపుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐపిఎస్ అధికారి శ్రీ అశ్విని మణిదీప్ గారు, ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాస్ బాషా, డీఎస్పీలు వి.శ్రీనివాసరావు, నీలకంతేశ్వరరెడ్డి(ఏ.ఆర్), పలువురు సి.ఐ లు, ఆర్ ఐ లు, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు, ఆర్ ఎస్ ఐ లు, పోలీసు సిబ్బంది వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## పెద్దవడుగూరు గ్రామము లో గొర్రెల దొంగతనం కేసు ఛేదింపు





- రూ. 7.50 లక్షల విలువ చేసే 30 గొర్రెలు, 31 మేకలు, 12 పొట్టేళ్లు మరియు టాటా పికప్ గూడ్స్ వాహనం స్వాధీనం... ఇద్దరి అరెస్ట్
- దొంగతనానికి అలవాటుపడిన పాత నేరస్తులు చేసినట్లు విచారణలో వెల్లడి
- జిల్లా ఎస్పీ శ్రీ పి. జగదీష్ ఆదేశాల మేరకు మీడియాకు వివరాలు వెల్లడించిన తాడిపత్రి ఏఎస్పీ శ్రీ రోహిత్ కుమార్ చౌదరి

అనంతపురం, జనవరి 14 (అనంత ప్రభ)
ఈనెల తొమ్మిదవ తేదీ రాత్రి పెద్దవడుగూరు గ్రామములో బాల చిన్న నేట్టికంటయ్య ఇంటి వద్ద ఉన్న గొర్రెలు దొంగతనం జరిగినట్లు ఆ యజమాని బాల చిన్న నేట్టికంటయ్య ఫిర్యాదు చేశారు. దీంతో పెద్దవడుగూరు పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేశారు.
ఈ కేసు దర్యాప్తును ఏఎస్పీ శ్రీ రోహిత్ కుమార్ చౌదరి ఆదేశాలతో పెద్దవడుగూరు సీఐ రామ సుబ్బయ్య, అద్వర్యంలో ఎస్సై పెద్దవడుగూరు ఆంజనేయులు మరియు సిబ్బందిని రంగంలోకి దింపారు. ఈ క్రమంలో రాబడిన సమాచారం మేరకు పెద్దవడుగూరు ఎస్సై, మరియు సిబ్బంది ఆధ్వర్యంలో బుక్కరాయసముద్రం గ్రామ పరిసర ప్రాంతాలలో ఈ రోజు ఉదయం ఇద్దరినీ అరెస్టు చేసారు.

ప్రస్తుతం అరెస్టయిన ఇద్దరిలో విజయ్ కుమార్ ముఖ్యుడు. ఇతనిపై పలు పోలీస్ స్టేషన్ లలో దొంగతనం కేసులు నమోదు అయి జైలుకు వెళ్లొచ్చాడు. ఇతను ఇతనితో పాటు ఇతని స్నేహితులు కలసి పెద్దవడుగూరు, ముదిగుబ్బ, సింహాద్రి పురం లలో పోలీస్ స్టేషన్ పరిదిలలో దొంగతనం చేసిన గొర్రెలు, పొట్టేళ్ళు, మేకలను బుక్కరాయ సముద్రం పరిధిలోని విరుపాక్షనగర్ లో దాచి ఉంచారు.

నిందితుల వివరాలు:

(1) డేరంగుల విజయ్, వయస్సు 21 సంవత్సరాలు, ఇందిరమ్మ కాలనీ, చిన్మయ నగర్, రాప్తాడు మండలం (2) మొండి నాగార్జున, వయస్సు 21 సంవత్సరాలు, చంద్రబాబు నగర్, అనంతపురం

అరెస్టు చేయడంలో పాల్గొన్న అధికారులు :పెద్దవడుగూరు సీఐ రామ సుబ్బయ్య, పెద్దవడుగూరు ఎస్సై ఆంజనేయులు

పెద్దవడుగూరు సిబ్బంది : రామక్రిష్ణ, మోహన్, ఓబులపతి, నబిరసూల్, షాషావలి, కిషోర్ రాజు, మన్సూర్ ఇలాహి, దాదాకలందర్

## వైద్య కళాశాల పిపిపి విధానాన్ని రద్దు చేయాలి

- పేదలకు వైద్య, విద్య దూరం చేస్తున్న కూటమి
- వైద్య విద్యకు శాపంగా మారిన జీవోను రద్దు చేయాలిలి
- మెడికల్ కళాశాల ప్రైవేటీకరణ జీవోలను భోగిమంటల్లో కలిపిన సిపిఐ



ఆత్మకూరు, జనవరి 14 (అనంత ప్రభ)
రాప్తాడు నియోజకవర్గం ఆత్మకూరు మండలం సనప గ్రామములో
రాష్ట్రవ్యాప్తంగా వైద్య కళాశాలలో పిపిపి విధానాన్ని రద్దు చేయాలని, మెడికల్ కళాశాల ప్రైవేటీకరణ జీవోలను భోగిమంటల్లో వేసి దగ్నం చేయాలని సిపిఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు సిపిఐ రాప్తాడు నియోజకవర్గం సహాయ కార్యదర్శి సనప నీళ్ళుపాల రామకృష్ణ, సనపగ్రామం నందు భోగిమంటలలో జీవో పత్రాలను దగ్నం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ రాప్తాడు నియోజకవర్గం సహాయ కార్యదర్శిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపిఐ రామకృష్ణ,
మాట్లాడుతూ
పేదలకు వైద్య, విద్యను దూరం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం పైన మండిపడ్డారు. ప్రతిపక్షంలో వైఎస్ఆర్సిపి ప్రభుత్వం వైద్య, విద్యకు పేదలకు దూరం చేసే పద్ధత-ంల్లో 107, 108 జీవోలను తీసుకువచ్చి వైద్య విద్యను 50% ప్రైవేటీకరణ చేస్తే నాడు ప్రతిపక్షంలో ఉన్న తెలుగుదేశం పార్టీ గగ్గోలు పెట్టి పేదలకు వైద్య విద్యను దూరం చేస్తున్న వైఎస్ఆర్సిపి ప్రభుత్వాన్ని గద్దె దించాలని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహించారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే వంద రోజుల్లో 107, 108 జీవోలను రద్దు చేస్తామని హామీ ఇచ్చి నేడు అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర పూర్తవుతున్నప్పటికీ ఇచ్చిన హామీలలో భాగంగా జీవోలను రద్దు చేయకపోగా 100% వైద్య విద్యను పిపిపి విధానంలో ప్రైవేటీకరణ చేస్తున్నారని మండిపడ్డారు. పిపీపి విధానం వల్ల కేవలం వైద్య విద్యార్థుల నష్టపోవడంతో పాటు సామాన్య ప్రజలు వైద్యం ఉచితంగా చేయించుకునే పరిస్థితి ఉండదన్నారు. వైద్య కళాశాల రాష్ట్రానికి వస్తే దాని పక్కనే ఒకటి ప్రభుత్వ ఆసుపత్రి ఏర్పాటు అవుతుంది దానివల్ల సామాన్య ప్రజలు వైద్యం అందించుకోవడానికి అవకాశం ఉంటుంది. పిపిపి విధానం వల్ల పేదలకు విద్యతోపాటు వైద్యం కూడా దూరం చేసేటువంటి పరిస్థితి రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని పేర్కొన్నారు. విద్యార్థులు ఒకవైపు లక్షలలో ఖర్చుపెట్టి ఇంటర్ తో పాటు నీట్ శిక్షణకు విద్యార్థుల తల్లిదండ్రులు అప్పులు చేసే చదివిస్తున్నారు. నీటిలో అర్హతలు సాధించిన తరువాత వారికి పిపిపి విధానం వల్ల రాష్ట్రంలో ఎంబిబిఎస్ సీట్లు అందుబాటులో లేకుండా పోతాయని మండిపడ్డారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఉండాల్సిన వైద్య విద్యను లాభాల కేంద్రంగా మార్చే ప్రయత్నం పిపిపీ విధానమని పేర్కొన్నారు. రాష్ట్రంలో జీవో నెంబర్ 590 ద్వారా 10 ప్రభుత్వ మెడికల్ కళాశాలలను పిపిపి పరిధిలోకి తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయించడంతో పూర్తిగా ప్రభుత్వ ఆధీనంలో కొనసాగాల్సిన ఈ వైద్య కళాశాలలను ప్రైవేట్ భాగ్యసామికే అప్పగించడం ప్రభుత్వ భూములు భవనాలు మౌలిక సదుపాయాలు ఆసుపత్రులు దీర్ఘకాలం పాటు ప్రైవేట్ శక్తుల చేతుల్లోకి వెళ్లే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. పిపిపీ విధానంలో యా-జమాన్య కోటాలో సీట్లకు భారీ ఫీజులు విధించే అవకాశం ఉందని దీనివల్ల పేద మధ్య తరగతి విద్యార్థులు వైద్య విద్యకు దూరం అవుతుందని తెలిపారు, వైద్య విద్య సీట్లు పెరుగుతాయన్న ప్రభుత్వ హామీలు అపద్ధపు మాటలేనని విమర్శలు చేశారు, దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రైవేటీకరణను వేగవంతం చేసినట్లే రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ప్రభుత్వం కూడా అదే దారిలో నడు-స్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ వైద్య విద్యకు శాపంగా మారిన జీవో నెంబర్ 107,108, 590 రద్దు చేయాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున పోరాటాలకు నాంది పలుకుతామని. ఈ జీవోలను వెంటనే రద్దు చేయాలని భోగి మంటలలో వేసి దగ్నం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి బి. రామాంజనేయులు, సిపిఐ కార్యకర్తలు శాఖ కార్యదర్శి కె. ఈశ్వరయ్య, టీ బాలయ్య, నారాయణ, రామకృష్ణ, బిందు, పార్వతి, రామంజి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటా సుఖసంతోషాలు వెల్లివిరియాలి



అనంతపురం, జనవరి 14 (అనంత ప్రభ)
సంక్రాంతి పండుగ వేళ ప్రతి ఇంట్లో సుఖసంతోషాలు వెల్లివిరియాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ఆకాంక్షించారు. జిల్లా ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు, వైసీపీ నాయకులు, కార్యకర్తలకు ఆయన ఓ ప్రకటనలో సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. 'మన సంస్కృతి సంప్రదాయాలకు, సొంత గ్రామాల మీద మమకారానికి, రైతులకు ఇచ్చే గౌరవానికి ప్రతీక సంక్రాంతి' అని పేర్కొన్నారు. తెలుగు ప్రజలు ఎంతో ప్రత్యేకంగా జరుపుకునే ఈ పండుగ వేళ తెలుగులోగిళ్లు శుభాలకు, సుఖసంతోషాలకు నెలవు కావాలని, రైతుల ఇంట ఆనందాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ప్రతి కుటుంబం సంక్రాంతి, కనుమ పండుగలను సంతోషంగా జరుపుకోవాలని పేర్కొన్నారు.

## సంక్రాంతి సంబరాలు -- సంప్రదాయ క్రీడల పోటీలు ఘనంగా నిర్వహణ



ధర్మవరం, జనవరి 14 (అనంత ప్రభ)
సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ధర్మవరం పట్టణం ప్రభుత్వ కాలేజ్ గ్రౌండ్‌లో నిర్వహించిన సంక్రాంతి సంబరాలు -- సంప్రదాయ క్రీడల పోటీలు కార్యక్రమం అత్యంత వైభవంగా, ప్రజల విశేష భాగస్వామ్యంతో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వైద్య ఢ ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ హాజరై, సంప్రదాయ గ్రామీణ క్రీడా పోటీలైన కోడి పందాలు, రాతిదూలం లాగుట, మహిళల ముగ్గుల పోటీలు, మహిళల కబడ్డీ, 120 కిలోల ఇసుక సంచులను ఎత్తే పోటీలు మొదలైన వాటిని అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ స్వయంగా సంప్రదాయ ఎద్దులతో రాతిదూలం లాగుటలో పాల్గొని, సంప్రదాయ కోడి పందాల ప్రదర్శనను తిలకించి, ప్రజలతో కలిసి పండుగ ఆనందాన్ని పంచుకున్నారు. మహిళల ముగ్గుల పోటీలలో ప్రతిభ చూపిన వారికి ప్రథమ బహు-మతి ₹25,000, ద్వితీయ బహుమతి ₹15,000, తృతీయ బహుమతి ₹10,000 మంత్రిగారి సతీమణి త్రివేణి, సత్య సాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ గారి స-తీమణి ధరణ్య గార్లు స్వయంగా అందజేశారు. మహిళల కబడ్డీ పోటీలలో మొత్తం ఏడు జట్లు పాల్గొనగా, ఫైనల్స్‌లో ధర్మవరం కబడ్డీ జట్టు, అనంతపురం కబడ్డీ జట్టుతో తలపడింది. ఇందులో ధర్మవరం జట్టు విజేతగా నిలవగా, అనంతపురం జట్టు రన్నరప్‌గా నిలిచింది. విజేతగా నిలిచిన ధర్మవరం జట్టుకు ₹25,000 ప్రథమ బహుమతి, రన్నరప్‌గా నిలిచిన అనంతపురం జట్టుకు ₹15,000 ద్వితీయ బహుమతి మంత్రి అందజేశారు. 120 కిలోల ఇసుక సంచులను ఎత్తే పోటీల్లో దుర్గ విజేతగా నిలిచి ₹15,000 ప్రథమ బహుమతి పొందగా, రాముడు ద్వితీయ బహుమతిగా ₹10,000, నరేష్ తృతీయ బహు-మతిగా ₹5,000 పొందారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ.... సంక్రాంతి పండుగ మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక. గ్రామీణ క్రీడల ద్వారా యువతలో శారీరక దృఢత్వం పెరుగుతుంది. ఇటువంటి కార్యక్రమాలు మన సంప్రదాయాలను కాపాడడమే కాకుండా, సామాజిక ఐక్యతను పెంపొందిసా-ుయి. భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలకు ప్రభుత్వం సంపూర్ణ మద్దతు అందిస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకశీగా వినూత్న నిరసన కార్యక్రమం




అనంతపురం, జనవరి 14 (అనంత ప్రభ)
భోగి పండుగ సందర్భంగా స్థానిక వైఎస్ఆర్సిపి జిల్లా కార్యాలయం వద్ద, ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకశీగా నిర్వహించిన వినూత్న నిరసన కార్యక్రమంలో ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ శ్రీమతి బోయ గిరిజమ్మ గారు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ పి.పి.పి. జి.ఓ. కాపీలను భోగి మంటల్లో దహనం చేసారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ గారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పేద, మధ్య తరగతి, బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేసేందుకు ఈ పి.పి.పి. విధానం తెచ్చిందని, ప్రైవేటీకరణను రద్దు చేసి ప్రభుత్వమే మెడికల్ కళాశాలలను నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై పార్టీ అధినేత శ్రీ ~హా జగన్ మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు భవిష్యత్తులో ఎటువంటి కార్యక్రమాలు చేపట్టినా తామంతా ముందు ఉండి విజయవంతం చేయడానికి కృషిచేస్తామని తెలిపారు. తదనంతరం జిల్లా ప్రజలకు భోగి, సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ మేయరు, డిప్యూటి మేయరు ఢ కార్పోరేటర్లు, వైసీపీ వివిధ అనుబంధ సంఘాల అధ్యక్షులు, వైసీపీ సీనియర్ నాయకులు, మహిళా నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

AP 4PG 15 - 1- 2026 THURSDAY qxp_Layout 1 15-01-2026 06:15 AM Page 2



## కోడి రామమూర్తి 84వ వర్ధంతి ర్యాలీకి పిలుపు




యాడికి, జనవరి 14 (అనంత ప్రభ)

ప్రపంచ మల్లయోధుడు, కలియుగ భీముడు కోడి రామమూర్తి గారి 84వ వర్ధంతిని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ కార్యక్రమం శుక్రవారం ఉదయం 10 గంటలకు యాడికి మండల కేంద్రములోని స్థానిక పెద్ద గరిడి నుండి ప్రారంభమై గ్రామ పురవీధుల గుండా ర్యాలీగా నిర్వహించనున్నట్లు పెద్ద గరిడి వస్తాదులు, యోగా గురువు గరిడి శివన్న తెలిపారు. మల్లయోధుడు కోడి రామమూర్తి గారి కీర్తిని స్మరించుకుంటూ, యువతకు ఆయన జీవితం స్ఫూర్తిగా నిలవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా యోగాభ్యాసానికి హాజరయ్యే వారు అలాగే యాడికి గ్రామ ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు

## ప్రభుత్వ హాస్పిటల్‌లో సీసీ రోడ్ల నిర్మాణ పనులు




యాడికి, జనవరి 14 (అనంత ప్రభ )

యాడికి మండల కేంద్రంలోని ప్రభుత్వ హాస్పిటల్ లో సీసీ రోడ్ల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. తాడిపత్రి ఎమ్మెల్యే శ్రీ జేసీ అష్మిత్ రెడ్డి గారి ఆదేశాల మే-రకు ఈ అభివృద్ధి పనులు చేపట్టడం జరిగింది. ఈ నిర్మాణ పనులను విశ్వనాథ్, గుండా నారాయణస్వామి, మాయకుంట్ల నారాయణస్వామి దగ్గరుండి పర్యవేక్షించారు. గుత్తేదారు కూనా వెంకటస్వామి ఈ పనులను ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని నాణ్యతతో వేగంగా పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నారు. హాస్పిటల్‌కు వచ్చే రోగులు, సిబ్బందికి సౌకర్యంగా ఉండేలా సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టడం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే జేసీ అష్మిత్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వంకం నాగరాజు, అన్నం శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు

## శ్రీరామ పట్టు వస్త్రాలయం వారి సంక్రాంతి శుభాకాంక్షలు




యాడి,కి జనవరి 14 (అనంత ప్రభ )

యాడికి మండల కేంద్రంలోని శ్రీ పాండురంగస్వామి ఆలయ సమీపంలో గల శ్రీరామ పట్టు వస్త్రాలయం ప్రొప్రైటర్లు కుమ్మెత రామిరెడ్డి, శివప్రసాద్ యాడికి మండల ప్రజలందరికీ భోగి, సంక్రాంతి, కనుమ పర్వదినాల శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల కష్టానికి గౌరవం తెలిపే మహనీయమైన పండుగ సంక్రాంతి మన సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. కుటుంబ సమేతంగా ఆనందోత్సాహాలతో జరుపుకునే ఈ పర్వదినం ప్రతి ఒక్కరి జీవితంలో సుఖసంతోషాలు నింపాలని ఆకాంక్షించారు. అలాగే మా శ్రీరామ పట్టు వస్త్రాలయంలో శుభకార్యాలు, పెళ్లిళ్లు, పండుగల కోసం అనువైన నాణ్యమైన పట్టు చీరలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. నాణ్యత, విశ్వసనీయతే లక్ష్యంగా కస్టమర్లకు ఉత్తమ సేవలు అందిస్తున్నామని తెలిపారు

## సిమెంట్ షాపు ప్రారంభోత్సవంలో పాల్గొన్న బాల రమేష్ బాబు



యాడికి, జనవరి 14 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని మెయిన్ రోడ్ శ్రీరామ క్లినికల్ ల్యాబ్ సమీపంలో యాదాటి జగదీష్ నూతనంగా ఏర్పాటు చేసిన సిమెంట్ షాపు ప్రారంభోత్సవంలో వైసిపి మండల నాయకులు బాల రమేష్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాల రమేష్ బాబు మాట్లాడుతూ వ్యాపారం విజయవంతంగా సాగాలని నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వే-ళ్ళబోయిన వెంకటేష్, జయచంద్రారెడ్డి, పిన్నేపల్లి శేఖర్ రెడ్డి, లక్ష్మిరెడ్డి, మల్లికార్జున ఆచారి, మాబు తదితరులు పాల్గొని షాపు నిర్వాహకులను అభినందించారు

## కి. శే. శోభన్ బాబు జయంతి ఘనంగా నివాళి



అనంతపురం, జనవరి 14 (అనంత ప్రభ)

అనంతపురం ఈరోజు కృష్ణ కళా మందిరం నందు ఆంధ్రుల అభిమానా నటుడు ఆంధ్రుల అందాల అందాగాడుకి. శే.శోభన్ బాబుగారి 90వ జయంతి సందర్భంగా మాజి హౌడా మాజీ చైర్మన్మహా మహాలక్ష్మి ని శాలువా తో తమ అభిమానం చాటుకున్నారు. ఈ సమావేశంలోశోభనబాబు అభిమానులు కాంట్రాక్టర్ పోతులయ్య మరియు ఇతర అభిమానులు పాలుగోన్నారు.

## బోరు బావుల వైర్లు దొంగతనము కేసులో నలుగురు అరెస్టు



యాడికి, జనవరి 14 (అనంత ప్రభ)

యాడికి మండలము రాయలచెరువు, పెద్ద పేట, చందన గ్రామాలకు చెందిన రైతుల పొలాలలో ఉన్న బోరు బావులకు సంబంధించిన 4 కేవీ, 6 కేవీ విద్యుత్ వైర్లను గత కొన్ని రోజులుగా రాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు కట్ చేసి దొంగతనం చేయడంతో రైతులు తీవ్ర నష్టాలను చవిచూస్తున్న విషయం విధితమే. ఈ ఘటనపై రాయలచెరువు గ్రామానికి చెందిన గణపర్తి గోపాల్ ఫిర్యాదు మేరకు మంగళవారం కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. తాడిపత్రి సబ్ డివిజనల్ అధికారి ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి గారి ఆధ్వర్యంలో దర్యాప్తు కొనసాగించగా బుధవారం ఉదయం యాడికి సిఐ ఆర్. శ్రీనివాసులుకి అందిన సమాచారం మేరకు రాయలచెరువు గ్రామంలోని ఒక గుజిరి వ్యాపారి వద్ద తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో కొంతమంది వ్యక్తులు దొంగిలించిన వైర్లు మరియు కాల్చిన కాపర్ వైర్లను అమ్ముతుండగా పట్టుకున్నారు. వారి వద్ద నుంచి సుమారు 500 మీటర్ల 6 కేవీ వైరు మరియు 30 కేజీల కాల్చబడిన కాపర్ వైర్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ దొంగతనానికి పాల్పడిన పసుపులేటి రమేష్, నగిరి చెన్నమ నాయుడు, నూతన కమలాకర్, మిడుతూరి మౌలాలి అనే నలుగురు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు. బోరు బావుల వైర్ల దొంగతనంతో రైతులు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఇలాంటి నేరాలపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. రైతులు కూడా అప్రమత్తంగా ఉండి అనుమానాస్పద వ్యక్తుల సమాచారం వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు

## శ్రీ వాసవి మాత ఆలయం వద్ద భోగి మంటలు





యాడికి, జనవరి 14 (అనంత ప్రభ )

యాడికి మండల కేంద్రంలోని శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి శాల ఆవరణంలో భోగి పండుగను భోగిమంటలతో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. పిల్లలు, మహిళలు,పురుషులు పెద్ద సంఖ్యలో పాల్గొని కోలాటాలు, సాంప్రదాయ భోగి పాటలు, నృత్యాలతో కార్యక్రమాన్ని ఉత్సాహంగా జరిపారు. ఉదయం 5 గంటల నుంచే భక్తులు అమ్మవారి దర్శనం చేసుకొని భోగిమంటలకు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆర్యవైశ్య పెద్దలు పిల్లలకు భోగి, సంక్రాంతి,కనుమ పండుగల విశిష్టతను వివరించి ఉత్సాహాన్ని నింపారు. తిరుప్పావై 30 పాశురాలు, గోదాదేవి కళ్యాణ కథలతో కార్యక్రమం సందడిగా సాగింది. సాయంత్రం 6 గంటలకు అమ్మవారికి భోగి పండ్లు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య మహిళా సంఘం, ఆర్యవైశ్య యువజన సంఘం సభ్యులందరూ పాల్గొన్నారు

## రైల్వే ఆదాయ వనరులు మెరుగుపడాలి




గుంతకల్లు, జనవరి 14 (అనంత ప్రభ)

రైల్వే ఆదాయ వనరులు మరింత మెరుగుపడాలని, ఆ దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఉద్యోగులకు దక్షిణ కోస్తా రైల్వే జీఎం సందీప్ మాథూర్ పిలుపునిచ్చారు. దక్షిణ మధ్య రైల్వే నుంచి గుంతకల్లు డివిజన్ విడిపోయి దక్షిణ కోస్తా రైల్వేలో విలీనం కానున్న నేపథ్యంలో తొలిసారిగా దక్షిణ కోస్తా రైల్వే జీఎం గుంతకల్లు, విజయవాడ, గుంటూరు డివిజన్ల అధికారులతో మంగళవారం వీసీలో మాట్లాడారు. గుంతకల్లు నుంచి డీఆర్ఎం చంద్రశేఖర గుప్తా, ఏడీఆర్ఎం సుధాకర్, వివిధ శాఖ డివిజన్ స్థాయి అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గుంతకల్లు డివిజన్ సమగ్ర సమాచారాన్ని మాథూర్ అడిగి తెలుసుకున్నారు. డివిజన్‌లో చేపట్టిన అభివృద్ధి పనులపై ఆరా తీశారు. అనంతరం జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ శివ్‌నారాయణ్ శర్మ, ఉద్యాన శాఖ అధికారులతో డీఆర్ఎం వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. ఉద్యాన పంటల ఎగుమతులకు అన్ని విధాలుగా సహకరిస్తామని డీఆర్ఎం పేర్కొన్నారు. ప్రత్యేక గూడ్స్ రైళ్లు నడపడానికి చర్యలు తీసుకుంటామన్నారు. రైతులు నష్టపోకుండా టైమ్ టేబుల్ ప్రకారం నిర్ణీత సమయంలో పంట దిగుమతులను గమ్యస్థానాలకు చేరేలా చర్యలు తీసుకోవాలని ఇన్‌చార్జ్ కలెక్టర్ సూచించారు

## అసాంఘిక కార్యకలాపాలపై డ్రోన్ల తో పరిశీలన



పుట్టపర్తి, జనవరి 14 (అనంత ప్రభ)

సంక్రాంతి పండుగ సందర్భంగా జిల్లాలో బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించేవారు సాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై మరియు అటవీ ప్రాంతాల్లో అనుమానాస్పద వ్యక్తుల సంచారం, అక్రమ కార్యకలాపాలు, మరియు ప్రజా భద్రతకు విఘాతం కలిగించే పరిస్థితులను గుర్తించేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ బుధవారం పోలీస్ అధికారులు, సిబ్బందితో కలిసి డ్రోన్ ద్వారా ఆ ప్రాంతంలోని భౌగోళిక పరిస్థితులు, మార్గాలు, చెరువులు, మరియు అనుమానాస్పదగా కనిపించే చలనాలను రికార్డు చేయడం జరిగింది.

పోలీసు అధికారుల సమాచారం ప్రకారం, ఇటువంటి డ్రోన్ పర్యవేక్షణలు తరచుగా నిర్వహించడం ద్వారా మండలంలో నేర కార్యకలాపాలను అరికట్టడంలో పెద్దగా ఉపయోగపడుతుందని, ప్రజలు ఎటువంటి అనుమానాస్పద చలనం గమనించినా వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు , స్థానిక పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## 'ఉపాధి' కింద 2 వేల మినీ గోకులాలు




అనంతపురం, జనవరి 14 (అనంత ప్రభ)

ఉపాధి హామీ పథకం కింద ఈ ఏడాది రెండు వేల మినీ గోకులాలను అర్హులైన పాడి రైతులకు మంజూరు చేయడానికి కలెక్టర్ ఆమోదముద్ర వేశారని పశుసంవర్ధకశాఖ జేడీ డాక్టర్ జి.ప్రేమ్‌చంద్ తెలిపారు. మంగళవారం స్థానిక పశు సంవర్ధక శాఖ డీడీ కార్యాలయ సమావేశ మందిరంలో డీడీ డాక్టర్ రమేష్‌రెడ్డి, ఏడీడీఎల్ ఏడీ డాక్టర్ జి.రవిబాబుతో కలిసి అనంతపురం డివిజన్ పరిధిలో ఉన్న 16 మండలాల ఏడీలు, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ల(వీఏఎస్)తో సమీక్ష నిర్వహించారు. గతేడాది 900 గోకులాలు మంజూరు చేయగా.. డిమాండ్ అధికంగా ఉన్నందున ఈసారి 2 వేలకు అనుమతులు వచ్చాయన్నారు. అర్హులైన రైతులను గుర్తించి పారదర్శకంగా ఇవ్వాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. ఈ నెల 16 నుంచి 31 వరకు పశు వైద్య శిబిరాలు నిర్వహించి అంటువ్యాధులు, సీజనల్ వ్యాధులు, ఇతరత్రా ప్రాణాంతక వ్యాధులు ప్రబలకుండా గట్టి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో ఉన్న పశువులు, ఎద్దులు, గేదెలు, గొర్రెలు, మేకలకు ఉచితంగా నట్టల నివారణ మందు (డీవార్మింగ్) తాపించే కార్యక్రమం పూర్తి చేయాలన్నారు. అలాగే గొర్రెల్లో మసూచి నివారణకు, కోళ్లకు వ్యాక్సిన్ వేయాలని సూచించారు

## నూతన గృహప్రవేశంలో పాల్గొన్న బాణా నాగేశ్వర్ రెడ్డి



తాడిపత్రి, జనవరి 14 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా తాడిపత్రి పట్టణంలోని పాత కోటలో నివాసం ఉంటున్న కట్లబడి మహబూబ్ బాషా తనయుడు హుస్సేన్ భాష వారి నూతన గృహప్రవేశానికి ఆహ్వానం మేరకు హాజరైన ఆంధ్రప్రదేశ్ హిందుస్థాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఆలయ చైర్మన్ బాణా నాగేశ్వర్ రెడ్డి నూతన గృహాన్ని సందర్శించి నూతన ఇంటిలోకి ప్రవేశించిన కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసి వారు ఇచ్చిన విందును స్వీకరించడం జరిగినది ఆయనతోపాటు జిల్లా మాజీ సమాచార హక్కు ఉపాధ్యక్షుడు చీఎంం గౌరవ అధ్యక్షులు కోడేగంటి నబి రసూల్


## శ్రీ మహా కాలభైరవ స్వామి ఆలయ నిర్మాణం కొరుకు 5000/ రూ, విరాళాన్ని అందజేసిన గువ్వల జయరాం రెడ్డి



కూడేరు, జనవరి 14 (అనంత ప్రభ)

కూడేరు మండల పరిధిలోని గొటుకూరు గ్రామంలో అతి పురాతనమైన 500 శతాబ్దాల క్రితం శివుని ప్రతిరూపంగా నిర్మితమైన మహిమాన్వితుడైన శ్రీ మహా కాలభైరవ స్వామి ఆలయం కాలక్రమేనా శిథిలావస్థకు చేరుకోవడంతో ఆలయ పునర్నిర్మాణం కొరకు శ్రీ కాలభైరవ స్వామి భక్తుడైన రాచనపల్లి గ్రామానికి చెందిన గువ్వల జయరాం రెడ్డి 5000 రూపాయల విరాళాన్ని అందించారు.

## నేడే సిద్ధరాంపురం లో శ్రీశ్రీ భక్త కనకదాసు జయంతి వేడుక



ఆత్మకూరు, జనవరి 14 (అనంత ప్రభ)

ఆత్మకూరు మండలం పి. సిద్దరాంపురం గ్రామంలో 15-1-2026 తేదీ గురువారం రోజున అందరికీ ఆదర్శ దైవమైన శ్రీశ్రీ భక్త కనకదాసు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించనున్నారు. శ్రీ భక్త కనకదాసు జయంతి సందర్భంగా 15-1-2026 తేదీ గురువారం రోజున ఉదయం 9 గంటలకు పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు. మరి 11:00 గంటలకు గ్రామంలోని కురబలంతా భక్తి శ్రద్ధలతో ఉరుములు, డోల్లుల వాయిద్యాలతో కలశములతో ఊరేగింపు కార్యక్రమం నిర్వహించనున్నారు. మధ్యాహ్నం 1:00 గంటకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారు. మరియు సాయంత్రం 4:00 గంటలకు శ్రీ భక్త కనకదాసు విగ్రహం ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. కావున శ్రీ కనకదాస జయంతి సందర్భంగా భక్తులు మరియు కురుబలు, మరియు యావన్మంది ఈ జయంతి కార్యక్రమంలో పాల్గొని శ్రీ భక్త కనకదాస కృపకు పాత్రులు కాగలరని మనవి

## ప్రజలందరికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే శ్రావణిశ్రీ.



శింగనమల , జనవరి 14 (అనంత ప్రభ)

సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అయిన సంక్రాంతి పండుగను ప్రజలందరూ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని, సంక్రాంతి సకల శుభాలు అందించాలని కోరుతూ, ప్రజలకు ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో వర్థిల్లాలని, విస్తారంగా వర్షాలు కురిసి అన్నదాతలు పాడి పంటలు,బోగ భాగ్యాలు,సిరి సంపదలతో తుల తూగాలని, అందరి కుటుంబాలలో ఆనందం వెల్లి విరియాలని రాష్ట్రం పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని ఎమ్మెల్యే శ్రావణిశ్రీ ఆకాంక్షించారు

## ఆదోని పట్టణ అభివృద్ధి అడ్డుకున్న వైసిపి కౌన్సిలర్ల పై టీడీపీ నేతలు




ఆదోని, జనవరి 14 (అనంత ప్రభ)

ఆదోని మండల టీడీపీ నాయకులు మాజీ కౌన్సిలర్ మారుతి టీడీపీ నాయకులు మల్లికార్జున మాట్లాడుతూ కూటమి ఎమ్మెల్యే పార్థసారథి టిడిపి ఇన్చార్జ్ మీనాక్షి నాయుడు గారు అన్ని అభివృద్ధి కష్టపడుతుంటే ఆదోనిలో నిన్న జరిగినటువంటి మున్సిపల్ బడ్జెట్ సాధారణ సమావేశనికి వైయస్సార్సీపి కౌన్సిలర్లు హాజరు కాకుండా కేవలం వాళ్ల స్వాలాభాలు ఓటమిక మంచి పేరు రాకుండా అడ్డుకోవడం విమర్శించడం జరిగింది గతంలో వైఎస్ఆర్సిపి పార్టీ ఆదోని అన్ని విధాల అభివృద్ధి కట్టుబడి ఉందని వైసిపి కౌన్సిలర్లు ప్రగల్భాలు పలకి ఇప్పుడు ఇలా నడుచుకోవడం ఆదోని ప్రజలు అన్ని గమనిస్తున్నారని రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికలో తాగిన గుణపాఠం చెబుతారని రాష్ట్రంలోనే గత అసెంబ్లీ ఎన్నికల్లో మీకు 151/నుండి 11/సీట్లకు కుధించడం జరిగింది కచ్చితంగా మీకు కూడా ఆదోని ప్రజలు దాదాపు 90/సీట్లు మీకు కట్టబడితే ఆదోని ప్రజలు అభివృద్ధిని అడ్డుకుంటూ ఉంటే భవిష్యత్తులో మిమ్మల్ని ఇంట్లో కూర్చోపెట్టడం ఖాయమని హెచ్చరించిన టిడిపి నాయకులు...







## లేత కొబ్బరితో.. మతిపోగొట్టే అందం మీ సొంతం..!



వేసవికాలంలో బెస్ట్ రిఫ్రెష్‌మెంట్ డ్రింక్ కొబ్బరి నీళ్లు. కొబ్బరి నీళ్లు తాగిన తర్వాత.. లోపల ఉండే లేత కొబ్బరి గుంజు చాలామంది ఇష్టంగా తింటూ ఉంటారు. లేత కొబ్బరిలోని పోషకాలు ఆరోగ్యానికి మేలు చేస్తాయని నిపుణులు చెబుతున్నారు. లేత కొబ్బరి ఆరోగ్యానికే కాదు, సౌందర్య సంరక్షణకూ సహాయపడుతుంది. దీనిలోని పోషకాలు చర్మం, జుట్టు ఆరోగ్యాన్ని రక్షిస్తాయి. లేక కొబ్బరిని మీ బ్యూటీ కేర్‌లో ఎలా యాడ్ చేసుకోవాలో ఈ స్టోరీలో చూద్దాం.

చర్మానికి తేమనందిస్తుంది..

లేత కొబ్బరి చర్మానికి అద్భుతమైన మాయిశ్చరైజర్. దీనిలో ఫ్యాటీ యాసిడ్స్ మెండుగా ఉంటాయి. ఇవి చర్మంలోని తేమను లాక్ చేయడానికి సహాయపడతాయి. లేత కొబ్బరి చర్మాన్ని మృదువుగా, హైడ్రేట్‌గా ఉంచుతుంది.

యాంటీ ఏజింగ్ గుణాలు..

లేత కొబ్బరిలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి వృద్ధాప్య ఛాయలు త్వరగా రాకుండా అడ్డుకుంటాయి. ముఖంపై ముడతలు, గీతలను తొలగించి.. యవ్వనంగా కనిపించేలా చేస్తాయి.

చర్మాన్ని శాంతపరుస్తుంది..

లేత కొబ్బరిలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు మెండుగా ఉంటాయి. ఇది చర్మంపై చికాకుగా ఉంటే.. దాన్ని శాంతపరుస్తుంది. మొటిమలు, దద్దుర్లు, మంటను తగ్గిస్తుంది. మొటిమల వల్ల కలిగే నొప్పి, చికాకును తగ్గిస్తుంది.

చర్మ సమస్యలకు చెక్..

లేత కొబ్బరిలో యాంటీమైక్రోబయల్ లక్షణాలు మెండుగా ఉంటాయి. ఇవి బ్యాక్టీరియా, ఫంగస్ వల్ల కలిగే చర్మ సమస్యలను చికిత్స చేయడంలో సహాయపడతాయి. . ఇది చర్మంపై హానికరమైన సూక్ష్మజీవుల పెరుగుదలను నిరోధిస్తుంది.

జుట్టు ఎదుగుదలను ప్రోత్సహిస్తుంది..

లేత కొబ్బరిలో విటమిన్లు, మినరల్స్ మెండుగా ఉంటాయి. ఇవి జుట్టు ఆరోగ్యంగా పెరగడానికి సహాయపడతాయి. హెయిర్ ఫోలికల్స్‌కు పోషణనిస్తుంది, జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తుంది.

పట్టులాంటి జుట్టు..

లేత కొబ్బరిలోని పోషకాలు జుట్టును మృదువుగా, మెరిసేలా చేస్తాయి. ఇది జుట్టు చిట్లడాన్ని, డ్రై హెయిర్‌ను నివారిస్తుంది.

చుండ్రును నియంత్రిస్తుంది..

లేత కొబ్బరిలో యాంటీ ఫంగల్ గుణాలు ఉంటాయి. ఇవి ఫంగస్ కారణంగా ఎదురయ్యే చుండ్రు సమస్యను నియంత్రిస్తుంది.

## కొవ్వుని కరిగించే కాఫీలు- ఓసారి ట్రై చేసి



ఈ వేసవిలో చల్లగా ఉండే పానీయాల వెంట పడుతూ ఉంటారు. రుచికరమైన కోల్డ్ కాఫీ సీమ చేస్తూ పని చేసుకుంటుంటే అద్భుతంగా ఉంటుంది. కానీ కోల్డ్ కాఫీ రుచి మాత్రమే కాదు బరువుని కూడా ఇస్తుంది. ఎందుకంటే ఇది కేలరీలు అధికం. బరువు తగ్గాలి, చల్లగా ఉండాలంటే ఈ వెరైటీ కాఫీలు ట్రై చేసి చూడండి. సంథింగ్ స్పెషల్ కావాలనుకునే వారికి ఈ కాఫీలు ఉత్తమ ఎంపిక. ఇవి తాగారంటే బరువు పెరుగుతారనే ఆలోచన భయం ఉండదు. పైగా చల్లని పానీయాలు ఆరోగ్యాన్ని ఇస్తాయి. శరీరాన్ని చల్లగా ఉంచుతాయి.

కోల్డ్ బ్రూ

కోల్డ్ బ్రూయింగ్ అనేది కాఫీ గింజలను గది ఉష్ణోగ్రత నీటిలో 20 గంటల కంటే ఎక్కువ సేపు ఉంచి కాఫీని తయారు చేసే పద్ధతి. ఈ బ్రూయింగ్ పద్ధతికి ఎక్కువ సమయం పడుతుంది. కానీ ఇంట్లో ఈ కాఫీని తయారుచేయడానికి చాలా సులభమైన పద్ధతి ఒకటుంటుంది. దీన్ని తయారు చేసుకోవడం చాలా సులభం. ఎటువంటి పరికరాలు అవసరం లేదు. మీరు చేయాల్సిందల్లా 1:12 నిష్పత్తిలో రాత్రిపూట నీటిలో కాఫీ గింజలు నానబెట్టుకోవాలి. అంటే ఒక కేజీ కాఫీ పొడి తీసుకుని అందులో 12 లీటర్ల నీటిని పోసుకోవాలి. ఇలా చేసిన దాన్ని 7-8 రోజుల పాటు రిఫ్రిజిరేటర్ లో స్టోర్ చేసుకోవచ్చు. ఈ కాఫీ తియ్యగా ఉండాలనుకుంటే దానికి కొన్ని సిట్రిక్ రుచులు, స్వీటేనర్లు కూడా జోడించుకోవచ్చు.

దాల్చిన చెక్క కాఫీ

దాల్చిన చెక్కతో టీ చేసుకుంటే చాలా మంచిది. మధుమేహులకు ఇది చక్కని ఎంపిక. ఇప్పుడు అలాగే దాల్చిన చెక్క కాఫీ చేసుకోవచ్చు. ఒక కప్పు బ్లాక్ కాఫీలో చిటికెడు దాల్చిన చెక్క కలిపేయండి. అది మీ కొవ్వుని కాల్చేస్తుంది. జీవక్రియ రేటుని పెంచుతుంది. దాల్చిన చెక్కలోని కెఫీన్, యాంటీ ఆక్సిడెంట్ల కలయిక బరువు తగ్గింపు ప్రక్రియని వేగవంతం చేయడంతో సహాయపడుతుంది.

ఐస్డ్ ఆమెరికానో

ఇంట్లో సింపుల్ గా చేసుకోగలిగే అద్భుతమైన కాఫీల్లో ఇది ఒకటి. ఒక గ్లాసు నీళ్ళు తీసుకుని అందులో ఐస్, కొంచెం నీళ్ళు కలపాలి. అందులో ఎస్ప్రెస్సో డబుల్ షాట్ వేసుకోవాలి. ఇందులో తక్కువ కొవ్వు ఉన్న బాదం పాలు, స్వీటేనర్ ను జోడించుకుని తాగొచ్చు.

నిమ్మకాయ కాఫీ

ఒక కప్పు కాఫీలో నిమ్మరసం, దాల్చిన చెక్క వేసుకుంటే నిమ్మకాయ కాఫీ రెడీ అయిపోతుంది. ఇది కొవ్వుని కాల్చే ప్రక్రియను వేగవంతం చేయడంలో సహాయపడుతుంది. ఈ పానీయం జీవక్రియ రేటుని పెంచుతుంది. శరీరం నుంచి విష వ్యర్థాలని బయటకి పంపద్యంలో సహాయపడుతుంది.

పాలు ఆధారిత ఐస్డ్ లాట్

ఐస్డ్ లాట్ అనేది వేసవిలో సరేరాన్ని చల్లబరిచే ఎస్ప్రెస్సో పానీయం. తక్కువ కొవ్వు పాలు, ఎస్ప్రెస్సో కలిపో తయారు చేస్తారు. 45 ఎంఎల్ ఎస్ప్రెస్సో, 150 ఎంఎల్ తక్కువ కొవ్వు పాలు, 70 గ్రాముల ఐస్ క్యూబ్స్ ఇందులో వేసుకోవాలి. గ్లాసులో ఐస్ ముక్కలు వేసుకుని దాని మీద చల్లటి పాలు పోసుకోవాలి. డబుల్ షాట్ ఎస్ప్రెస్సో ని కొద్ది కొద్దిగా వేసుకుని బాగా కలుపుకోవాలి. అంతే ఎంతో టేస్టీ ఐస్డ్ లాట్ కాఫీ రెడీ అయిపోతుంది. ఇందులో కాస్త స్టెవియా జోడించుకోవచ్చు. ఇందులో మంచి ట్విస్ట్ కోసం వెనీలా, కారామెల్, హాజెల్ నట వంటి రుచులు కూడా జోడించుకోవచ్చు.

## ఒత్తిడి తగ్గించుకోవాలా? మాగిన అరటిపండు తినేయండి - ఇంకా లాభాలెన్నో!



ఎల్లో కలర్ లో నిగనిగలాడుతూ ఉంటేనే కొంతమంది అరటి పండ్లు తింటారు. వాటి మీద ఏ కొంచెం మచ్చ కనిపించినా, పండిపోయినా తినకుండా పక్కన పడేస్తారు. మాగిన అరటి పండు తినాలంటే చాలా మందికి అసలు నచ్చదు. వాసన, రంగు చాలా వేరుగా ఉంటుంది. కానీ మాగిన అరటి పండు వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. ఈ పండులో విటమిన్లు, ఫైబర్, కాల్షియం, ఐరన్, పొటాషియం వంటి పోషకాలు ఉన్నాయి. బాగా పండిన అరటి పండులో ట్రిప్టోఫాన్ ఉంటుంది. ఇది ఒత్తిడి, ఆందోళన తగ్గించడంలో సహాయపడుతుంది. అంతేకాదు బాగా పండిన అరటిపండులో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. అనేక వ్యాధుల నుంచి బయటపడేందుకు ఇవి సహాయపడతాయి.

కణాలు దెబ్బతినకుండా నిరోధిస్తుంది

జీర్ణం సులభం

మాగిన అరటి పండులో ఉండే స్టార్చ్ ఫ్రీ షుగర్ గా మార్చబడుతుంది. దీని వల్ల సులభంగా జీర్ణమవుతాయి. వీటిని తినడం వల్ల శరీరానికి తక్షణ శక్తి కూడా అందుతుంది. జీర్ణవ్యవస్థ బలహీనంగా ఉన్నవాళ్ళు పండిన అరటిపండ్లు ఎక్కువగా తీసుకోవాలి.

గుండెకి మేలు

అతిగా పండిన అరటిపండ్లు గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి. పొటాషియం, మెగ్నీషియం వంటి ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి రక్తపోటుని నియంత్రించడంలో సహాయపడతాయి. ఇవి తింటే కొలెస్ట్రాల్ కూడా తగ్గుతుంది. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది.

గుండె మంట తగ్గిస్తుంది

ఇవి తింటే గుండెల్లో మంట సమస్యను అధిగమించవచ్చు. నిజానికి ఇవి యాంటాసిడ్ గా పని చేస్తాయి. ఇందులో ఉండే గుణాలు పొట్ట లోపలి పొరను హానికరమైన యాసిడ్స్ నుంచి రక్షిస్తాయి. ఇవి తింటే ఎసిడిటీ సమస్య నుంచి ఉపశమనం పొందవచ్చు.

క్యాన్సర్ ని నివారిస్తుంది

బాగా పండిన అరటి పండ్ల తొక్కపై ప్రత్యేక రకమైన పదార్థం ఏర్పడుతుంది. దీన్ని ట్యూమర్ నెక్రోసిస్ ఫ్యాక్టర్ అంటారు. ఇది క్యాన్సర్, ఇతర అసాధారణ కణాల పెరుగుదలను నిరోధిస్తుంది.


కండరాల నొప్పి తగ్గిస్తుంది

కండరాల నొప్పితో బాధపడుతుంటే మీకు పండిన అరటిపండు చక్కగా మేలు చేస్తుంది. ఎందుకంటే ఇందులో పొటాషియం ఉంటుంది. ఇది కండరాల నొప్పి, తిమ్మిరి నుంచి ఉపశమనం పొందటంలో సహాయపడుతుంది.

ఎన్ని తినాలి?

అరటిపండ్లలో అధికంగా ఫైబర్ ఉంటుంది. వీటిని అతిగా తింటే పొట్ట ఉబ్బరం, గ్యాస్ వంటి సమస్యలు ఎదురవుతాయి. ఎక్కువగా తింటే పళ్ళు పుచ్చిపోతాయి. నిద్ర ఎక్కువగా ఉంటుంది. మైగ్రేన్ ఉన్న వాళ్ళు రోజుకి ఒకటికి మించి తింటే ఇతర సమస్యలకు దారితీస్తుంది. అందుకే రోజుకి రెండుకు మించి అరటిపండ్లు తినకుండా ఉండటమే మంచిది. ఇది తిన్న తర్వాత గోరు వెచ్చని నీటిని తాగితే జలుబు, దగ్గు వంటివి రాకుండా ఉంటుంది.

## అతిగా ఆకలి వేస్తుందా? అందుకు ఈ ఐదు సమస్యలే కారణం



ఆకలిగా అనిపించడం సహజం. కానీ తిన్న తర్వాత కూడా ఇంకా ఆకలిగా ఉంటే ఇది ఆలోచించాల్సిన విషయమే. ఎందుకంటే ఆకలిగా అనిపిస్తూనే ఉంటే తలనొప్పి, చిరాకు, దృష్టిని కోల్పోవడం వంటి ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. చాలా సార్లు విపరీతమైన ఆకలిగా ఉన్నప్పుడు అతిగా తినేస్తారు. దీని వల్ల బరువు పెరగడం, ఊబకాయం, మధుమేహం, గుండె జబ్బులు, రక్తపోటు వంటి దీర్ఘకాలిక వ్యాధులుని తెచ్చి పెడుతుంది. మీరు కూడా అతిగా ఆకలి సమస్యలు ఎదుర్కొంటున్నారా? అయితే అందుకు ఈ ఐదు ప్రమాదకరమైన సమస్యలే కారణం కావొచ్చని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.

ఆరోగ్యకరమైన జీవనశైలి కొనసాగించడానికి ఆకలి ఉండాలి. అతిగా తినడం, ఆకలిగా ఉండటం రెంటింటిని సమతుల్యం చేయడానికి సరైన పద్ధతులు పాటించాలని వైద్యులు అంటున్నారు. అసలు తరచుగా ఆకలి వేయడానికి గల కారణాలు ముందు తెలుసుకోవాలి. అవేంటంటే...

తగినంత ప్రోటీన్ లేకపోవడం

మనం తీసుకునే ఆహారంలో ప్రోటీన్స్ కీలక పాత్ర పోషిస్తాయి. ఎక్కువ సేపు పొట్ట నిండుగా ఉంచుతాయి. ఆకలిని పరిమితం చేస్తాయి. పొట్ట నిండుగా ఉందని సూచించే హార్మోన్ల ఉత్పత్తిని పెంచడం ద్వారా పని చేస్తుంది. నేషనల్ లైబ్రరీ ఆఫ్ మెడిసిన్ ప్రచురించిన ఒక అధ్యయనం ప్రకారం 12 వారాల పాటు ప్రోటీన్ తీసుకున్న వారిలో అర్థరాత్రి అల్పాహారం తినకుండా 50 శాతం తగ్గించిందని తేలింది. ప్రోటీన్ అధికంగా ఉండే ఆహారం తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. మాంసం, గుడ్లు, చేపలు, పాలు, పాల ఉత్పత్తులు, చిక్కుళ్ళు, విత్తనాలు, తృణధాన్యాలు వంటి ప్రోటీన్ రిచ్ ఫుడ్స్ తినాలని సిఫార్సు చేస్తున్నారు.

తక్కువ ఫైబర్

శరీరంలోని ముఖ్యమైన అవయవాల సాధారణ పనితీరుకి ఫైబర్ తీసుకోవడం చాలా ముఖ్యం. తగినంత ఫైబర్ తీసుకోకపోతే దీర్ఘకాలికంగా జీర్ణక్రియలో ఇబ్బందులు ఎదురవుతాయి. దీన్ని అధిగమించాలంటే పండ్లు, కూరగాయలు, గింజలు, విత్తనాలు, చిక్కుళ్ళు, తృణధాన్యాలు వంటి అధిక ఫైబర్ ఆహారాలను తీసుకోవాలి. ఇవి ఆకలిని తగ్గించడంలో సహాయపడతాయి. పొట్ట ఎక్కువ సేపు నిండుగా ఉంచి జీర్ణం కావడానికి ఎక్కువ సమయం తీసుకుంటాయి. ఫైబర్ తో కూడిన ఆహారం ఆకలిని తగ్గించే హార్మోన్లను విడుదల చేస్తుంది. షార్ట్ చైన్ ఫ్యాటీ యాసిడ్స్ ఉత్పత్తిని ప్రభావితం చేస్తుంది.

తగినంత నిద్రలేకపోవడం

ఆరోగ్యానికి నిద్ర చాలా ముఖ్యం, నిద్రలేమి అనేక వ్యాధులకు ప్రధాన కారణం. మెదడు, రోగనిరోధక వ్యవస్థ పనితీరుని సమతుల్యం చేయడంలో సహాయపడుతుంది. అప్పుడే గుండె సమస్యలు, క్యాన్సర్ వంటి అనేక దీర్ఘకలిక్ అనారోగ్యాలు వచ్చే ప్రమాదం తక్కువగా ఉంటుంది. సరిగా నిద్రపోకపోతే శరీరం గ్రేలిన్ అనే ఆకలిని పెంచే హార్మోన్ ని విడుదల చేస్తుంది. గ్రేలిన్ స్థాయిలు ఎంత ఎక్కువగా ఉంటే అంత ఆకలిగా ఉంటారు. తగినంత నిద్ర ఉండటం వల్ల సంపూర్ణ భావన కలిగించే మరొక హార్మోన్ లెప్టిన్ సరిపడా ఉండేలా చేస్తుంది.

నీళ్ళు తాగకపోవడం

హైడ్రేషన్ గా ఉండటం చాల ఆముఖ్యం. మెదడు, గుండె ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తుంది. నీరు సరిగా తాగకపోతే శరీరంలోని శక్తి అంతా హరించేస్తుంది. అలసటగా అనిపిస్తుంది. నీరు తాగకపోతే తరచుగా ఆకలిగా అనిపిస్తుంది. దాహంగా అనిపించినా కాకపోయినా తప్పనిసరిగా 6-8 గ్లాసుల నీటిని తాగాలి.

ప్రాసెస్ చేసిన పిండి పదార్థాలు తినడం

బయట తినడానికి ఇష్టపడే వాళ్ళు తమ ఆరోగ్యం విషయంలో అనేక సమస్యలు ఎదుర్కోవాలి. ప్రాసెస్ చేసిన్ ఆహారాల్లో ఖనిజాలు, పోషకాలు ఉండవు. రొట్టె, పాస్తా వంటి వాటికి ఉపయోగించే తెల్లటి పిండిలో పోషకాలు శూన్యం. ఫైబర్ లేకపోవడం వల్ల శరీరం వాటిని త్వరగా జీర్ణం చేస్తుంది. ఫలితంగా ఆకలిగా అనిపిస్తుంది.

AP 4PG 15 - 1- 2026 THURSDAY qxp_Layout 1 15-01-2026 06:15 AM Page 4



# 250 ఏళ్ల కంపెనీకి బ్రాండ్ అంబాసిడర్‌గా శ్రీలీల.. రెమ్యునరేషన్ ఎన్ని కోట్లంటే?





కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన మైసూర్ శాండల్ సోప్‌కు స్టార్ హీరోయిన్ తమన్నా భాటియాను బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడంపై కన్నడ సీమ రగిలిపోతోన్న సంగతి తెలిసిందే. దాదాపు 6.2 కోట్ల పారితోషికంతో తమన్నాకు ఈ బాధ్యతను కట్టబెట్టింది సిద్ధరామయ్య ప్రభుత్వం. అయితే కర్ణాటకలో ఎంతో మంది ప్రముఖులు, ప్రతిభావంతులు ఉండగా పరాయి రాష్ట్రానికి చెందిన నటిని మైసూర్ శాండల్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడం వివాదానికి దారి తీసింది. కర్ణాటక సంఘాలు, పార్టీలు, ప్రముఖులు ప్రభుత్వ తీరును తప్పుబడుతున్నారు. ఈ క్రమంలో కర్ణాటకకి చెందిన యువ కథానాయిక శ్రీలీల అదిరిపోయే ఆఫర్ అందుకున్నారు. ఈ వివరాల్లోకి వెళితే..

చేతినిండా సినిమాలతో శ్రీలీల బిజీ ప్రస్తుతం టాలీవుడ్‌లో బిజీగా ఉన్న హీరోయిన్ ఎవరంటే ఖచ్చితంగా వినిపించే పేరు శ్రీలీల. ధమాకాతో లైమ్ లైట్‌లోకి వచ్చిన ఈ ముద్దగుమ్మ ఆ తర్వాత భగవంత్ కేసరి, గుంటూరు కారం వంటి భారీ బడ్జెట్ సినిమాల్లో అవకాశాలు దక్కించుకుంది. ఇక పుష్ప 2లో కిస్సిక్ సాంగ్‌తో దేశాన్ని ఊపేసి నేషనల్ వైడ్ పాపులర్ అయ్యింది. అందం, అభినయం, డ్యాన్స్‌తో క్రేజీ ఆఫర్లు పట్టేస్తోంది. చాలా చిన్న వయసులోనే బాలీవుడ్ ఆఫర్ కూడా అందుకోవడంతో శ్రీలీల అదృష్టంపై సీనియర్ హీరోయిన్లు, అప్ కమింగ్ హీరోయిన్లు అసూయ పడుతున్నారు. ఏళ్లుగా నిరీక్షిస్తున్న తమ వల్ల కానిది శ్రీలీల ఈజీగా సాధిస్తోందని కుళ్లుకుంటున్నారు.

ఆషికి 3తో బాలీవుడ్‌లోకి బాలీవుడ్ స్టార్ హీరో కార్తీక్ ఆర్యన్ సరసన ఆషికి 3 అనే సినిమా ద్వారా బాలీవుడ్‌లో అడుగుపెడుతున్నారు శ్రీలీల. అనురాగ్ బసు ఈ చిత్రానికి దర్శకుడు. దీపావళి కానుకగా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ భావిస్తున్నారు. దీనిలో భాగంగా శరవేగంగా సినిమాను పరుగులు పెట్టిస్తున్నాడు అనురాగ్. అయితే అషికి 3 ఇంకా సెట్స్ మీద ఉండగానే శ్రీలీల హిందీలో మరో ఆఫర్ అందుకున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. మరో స్టార్ హీరో సిద్ధార్ధ్ మల్హోత్రా సరసన శ్రీలీల ఆడిపడనుందట. ఆనంద్ ఎల్ రాయ్ ఈ సినిమాను నిర్మిస్తుండగా.. రాజ్ సాండియాలా దర్శకత్వం వహిస్తారని బీటౌన్ టాక్. అయితే దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఇక తెలుగులో జూనియర్, మాస్ జాతర, లెనిన్, తమిళంలో పరాశక్తి సినిమాలలో శ్రీలీల నటిస్తున్నారు.

టాప్ బ్రాండ్స్‌కు అంబాసిడర్‌గా సినిమా హిట్, ఫ్లాపులతో సంబంధం లేకుండా శ్రీలీల వరుస అవకాశాలు అందుకుంటున్నారు. ఇక బ్రాండ్ అండార్స్‌మెంట్స్‌తోనూ ఈ ముద్దుగుమ్మ భారీగా సంపాదిస్తోందట. న్యూడ్ స్కిన్ కేర్, అమృత గ్రూప్, ప్రెస్టా వుమెన్స్ వేర్, నీరూస్ తదితర బ్రాండ్స్‌కు శ్రీలీల అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారు. తాజాగా శ్రీలీల అండార్స్‌మెంట్స్ కెరీర్‌లోనే మైల్ స్టోన్ అనదగ్గ ఆఫర్ వచ్చింది.

శ్రీలీలతో యూకే కంపెనీ డీల్ పర్సనల్ కేర్, కాస్మోటిక్స్, ఫ్రాగ్‌రెన్సెస్ విభాగంలో ప్రపంచంలోని అగ్రగామి సంస్థల్లో ఒకటైన యార్డ్లే లండన్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపికయ్యారు. లండన్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ కంపెనీకి దాదాపు 255 ఏళ్ల చరిత్ర ఉండగా.. ప్రపంచంలోని అత్యంత పురాతన కంపెనీల్లో ఒకటిగా యార్డ్లేకు పేరుంది. 2009లో యార్డ్లేను భారత కార్పోరేట్ దిగ్గజం విప్రో ఎంటర్‌ప్రైజెస్ కొనుగోలు చేసింది. ఇంతటి చరిత్ర కలిగిన ఈ సంస్థలోని ఫ్రాగ్‌రెన్సెస్ విభాగానికి గాను భారత్‌లో శ్రీలీల ప్రమోట్ చేయనుండటం విశేషం.

పారితోషికం ఎంతంటే? అయితే ఇందుకు గాను శ్రీలీల ఎంత మొత్తంలో పారితోషికం అందుకుంటున్నారన్నది తెలియరాలేదు. ప్రస్తుతం బ్రాండ్ ప్రమోషనింగ్ కోసం రూ.50 లక్షల నుంచి రూ.75 లక్షల మధ్య శ్రీలీల ఛార్జ్ చేస్తుండటంతో ఇది కూడా అదే స్థాయిలో లేదా ఆపైనా ఉండే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. యార్డ్లే నుంచి శ్రీలీల పారితోషికంగా ఎంత మొత్తం వసూలు చేస్తున్నారనే దానిపై త్వరలోనే మరిన్ని వివరాలు తెలిసే అవకాశం ఉంది.




# చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవింద్‌నే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..

ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేరువైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పురస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.


అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచింది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యురిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు ఫుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు.పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

# మహేష్ బాబు వదిలేసిన 1800 కోట్ల సినిమా.. థియేటర్లు బద్దలయ్యేవి.. ఆ మూవీ ఏంటంటే?





సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం ఇండియాస్ బిగ్గెస్ట్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్ లోనే మూడవ షెడ్యూల్ జరుగుతోంది. చిత్రీకరణ విషయంలో మాత్రం జక్కన్న ఎస్. ఎస్. ఎం.బి 29 సినిమాను శరవేగంగా కొనసాగిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ బ్యూటీ ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. మలయాళం సూపర్ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిస్తున్నారని తెలుస్తోంది. ఇదిలా ఉంటే మహేష్ బాబు చివరిగా గుంటూరు కారం చిత్రంతో ప్రేక్షకులను అలరించిన సంగతి తెలిసిందే. అది సూపర్ స్టార్ మహేష్ బాబు ఇప్పటివరకు రెగ్యులర్ క్యారెక్టర్లలోనే నటిస్తూ వచ్చారు. కానీ అభిమానులు మాత్రం ఆయనను పవర్ఫుల్ రోల్స్ లో చూడాలని ఎంతగానో ఆశిస్తున్నారు. ఈ క్రమంలోనే మహేష్ బాబు వదిలేసుకున్న 1870 కోట్ల సినిమా గురించి తాజాగా న్యూస్ బయటకు వచ్చింది. ఆ సినిమా చేసి ఉంటే మాత్రం మహేష్ బాబు ఇండియా ను షేక్ చేసే వారిని సినీ ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు.

ఇంతకీ ఆ సినిమా ఏంటో తెలిస్తే అందరూ షాక్ అవ్వాల్సిందే. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కాంబినేషన్లో వచ్చిన పుష్ప చిత్రమే కావడం విశేషం. అయితే ఈ సినిమాకు మొదట హీరోగా మహేష్ బాబు అని అనుకున్నట్టుగా ఇప్పుడు తెలుస్తోంది. కానీ మహేష్ బాబు ఆ సినిమాలు వదులుకోవడంతో అల్లు అర్జున్ వద్దకు వెళ్లిందని ఫిల్మ్ సర్కిల్స్ లో గుసగుసలు నడుస్తున్నాయి. ఇక అల్లు అర్జున్ టెర్రిఫిక్ పెర్ఫార్మెన్స్ తో పుష్ప, పుష్ప 2 చిత్రాలు ఎంతటి సెన్సేషన్ క్రియేట్ చేశాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

రీసెంట్ గా వచ్చిన పుష్ప 2 చిత్రం ఏకంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసింది. 1870 కోట్లు గ్రాస్ కలెక్ట్ చేసి ఇండియాలోనే హైయెస్ట్ గ్రాస్ కలెక్ట్ చేసిన రెండవ సినిమాగా రికార్డు సెట్ చేసింది. బాహుబలి 2 సాధించిన బాక్సాఫీస్ కలెక్షన్లు 1810 కోట్లను దాటేసి మరి ఈ రికార్డును సెట్ చేయడం సెన్సేషన్ గా మారింది. మన వైపు అల్లు అర్జున్ కు పుష్ప పాత్రలో నటించినందుకు ఏకంగా బెస్ట్ యాక్టర్ విభాగంలో నేషనల్ అవార్డు వరించిన సంగతి తెలిసిందే. ఇక నెక్స్ట్ పుష్ప 3 కూడా రాబోతుంది. ఆ పార్ట్ లో విజయ్ దేవరకొండ నటిస్తారని తెలుస్తోంది.

అయితే ఇంతటి సెన్సేషన్ క్రియేట్ చేసిన పుష్ప చిత్రాన్ని మహేష్ బాబు ఎందుకు వదులుకున్నారా అన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ క్వశ్చన్ గా మారింది. అయితే పుష్ప చిత్రం ప్రారంభానికి ముందు మహేష్ బాబు ఇంట్లో వరుసగా విషాదాలు నెలకొనడం, గుంటూరు కారం చిత్రం తర్వాత ఎస్ఎస్ రాజమౌళి తో సినిమాకు కమిట్ అవ్వడమే కారణం అని తెలుస్తుంది. ఇక పుష్ప చిత్రమే కాదు, శంభాజీ మహారాజ్ జీవిత కథతో వచ్చిన చావా చిత్రాన్ని కూడా మహేష్ బాబు వదిలేసారంట. ఈ హిస్టారికల్ ఫిలిం లో మహేష్ బాబు నటించిన మాత్రం మరింత బీభత్సం సృష్టించే వారిని ఫ్యాన్స్ అభిప్రాయపడ్డారు. ఇలా తన ముందుకు వచ్చిన రెండు బ్లాక్ బస్టర్ మూవీస్ ను మహేష్ బాబు వదులుకోవడం ఆసక్తికరంగా మారింది. ఎస్. ఎస్. ఎం.బి 29 తో మాత్రం ఇండియన్ బాక్సాఫీస్ రికార్డులను చెల్లాచెదురు చేస్తారని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. ఆ ప్రాజెక్టుకు మార్కెట్లోనూ భారీ డిమాండ్ ఉండింది.

# భైరవం మూవీ రివ్యూ అండ్ రేటింగ్

దేవీపురంలో జమీందార్ వంశానికి చెందిన గజపతి (మనోజ్ మంచు)కి గ్రామంలో పేరు ప్రతిష్టలు ఉన్నప్పటికీ.. పేదరికం వెంటాడుతుంటుంది. గజపతికి తన ఊరిలోనే పెద్దరికాన్ని ప్రదర్శించే వరద (నారా రోహిత్), అనాథగా బతికే శ్రీను (బెల్లంకొండ శ్రీను) ప్రాణస్నేహితులుగా ఉంటారు. ఇదిలా ఉండగా, ఆ గ్రామంలోని ఆలయ ధర్మకర్తగా గజపతి నానమ్మ (జయసుధ) ఉంటారు. ఆలయ భూములు కాజేయడానికి మంత్రి (శరత్ లోహితస్య) పన్నాగం పన్నుతాడు.

అనాథ అయినప్పటికీ శ్రీనును కన్నబిడ్డగా ప్రజలు ఎందుకు చూస్తారు? శ్రీనుతో వెన్నెల (అదితి శంకర) లవ్ ట్రాక్ ఎలా సాగింది? గజపతిని భార్య నీలిమ (ఆనంది) ఎలా వేధించింది. భార్య ఒత్తిళ్లకు గజపతి తన మనసును ఎలా మార్చుకొన్నాడు. ప్రాణస్నేహితులుగా ఉండే గజపతి, వరద, శ్రీను మధ్య మంత్రి ఎలా చిచ్చు పెట్టారు. వరద స్నేహం కోసం ప్రాణాలిచ్చేంత ప్రేమ ఉన్న గజపతి తన స్నేహితులకు ఎందుకు ఎదురు తిరిగాడు? వరద, గజపతి, శ్రీను మధ్య విభేదాలు ఎలాంటి పరిస్థితులకు దారి తీశాయి? అనే ప్రశ్నలకు సమాధానమే భైరవం సినిమా కథ.

పోలీస్ ఇన్స్‌పెక్టర్ (సంపత్ రాజ్) తన ఉద్యోగానికి రాజీనామాను పై అధికారికి సమర్పించడంతో సినిమా హై నోట్‌లో మొదలవుతుంది. తన రాజీనామాకు కారణం చెప్పడం మొదలు పెట్టడంతో దేవీ పురంలో ముగ్గురు ప్రాణ స్నేహితుల కథను ఎమోషనల్‌గా దర్శకుడు ప్రారంభించాడు. ముగ్గురు హీరోల ఇంట్రడక్షన్, ఎలివేషన్స్‌ను బాగానే డిజైన్ చేశాడు. ఆ తర్వాత శ్రీను ప్రేమ కథ, వరద, గజపతి ఫ్యామిలీ మధ్య ఉండే అన్యోన్యతను, కథను ఎస్టాబ్లిష్ చేయడానికి కాస్త టైమ్ ఎక్కువగా తీసుకొన్నట్టు అనిపిస్తుంది. ఫస్టాఫ్‌ను రెగ్యులర్, రొటీన్ ఫార్మాట్‌తో నడిపించినప్పటీకి.. ఇంటర్వెల్ ముందు పవర్‌ఫుల్ ఎపిసోడ్‌తో తొలిభాగాన్ని ముగించి సెకండాఫ్‌పై ఆసక్తిని పెంచాడు.

అయితే ముగ్గురు హీరోల మధ్య ఎమోషన్స్, బాండింగ్‌ను బలంగా ఎస్టాబ్లిష్ చేయాల్సి ఉన్నప్పటికీ.. ఆ దిశగా ప్రయత్నం సరిగా చేయలేదనే ఫీలింగ్ కలుగుతుంది. భావోద్వేగంతో చెప్పాల్సిన సన్నివేశాల్లో యాక్షన్ నింపడం వల్ల సినిమాలో సోల్ కాస్త మిస్ అయిందనిపిస్తుంది. ఇలాంటి లోపాలు ఉన్నప్పటికీ.. మామిడితోట సీన్ నుంచి మూవీలో సన్నివేశాలు నెక్ట్స్ రేంజ్‌లోకి వెళ్తాయి. క్లైమాక్స్ సన్నివేశాలను చిత్రీకరించిన తీరు విజయ్ కనకమేడల ప్రతిభ ఎంతో తెలుస్తుంది. సెకండాఫ్‌ను ఇంకాస్త బెటర్‌గా డిజైన్ చేయాల్సిందనే ఫీలింగ్ కలుగుతుంది. నటీనటుల ఫెర్ఫార్మెన్స్ విషయానికి వస్తే.. బెల్లంకొండ శ్రీనివాస్ ఈ సినిమాకు బ్యాక్ బోన్‌గా నిలిచాడు. సినిమాలోని ఎమోషనల్ కంటెంట్‌ను తన పాత్ర ద్వారా బాగా ఎలివేట్ చేశాడు. నటుడిగా మరింత మెచ్యురిటీని చూపించాడు. ప్రీ క్లైమాక్స్ నుంచి క్లైమాక్స్ సన్నివేశాల్లో తనలోని నట విశ్వరూపాన్ని చూపించే ప్రయత్నం చేశాడు. నారా రోహిత్, మనోజ్‌తో పాత్రలతో మమేకమై మంచి బాండింగ్‌ను ఆన్ స్క్రీన్‌పై ఎలివేట్ చేశాడు. ఇక మనోజ్ మంచు నటుడిగా మరో రేంజ్ పెర్ఫార్మెన్స్ చేశాడు. కాస్త విరామం తీసుకొన్నప్పటికీ.. సూపర్ క్యారెక్టర్‌తో రీ ఎంట్రీతో అదరగొట్టాడు. ఇండస్ట్రీలో తన టైమ్ స్టార్ట్ అయిందని గజపతి పాత్ర ద్వారా చాటి చెప్పాడు. నారా రోహిత్ విషయానికి వస్తే.. వరద పాత్రలో హుందాగా కనిపించాడు. తన పాత్రకు ఎంత ఎమోషన్ కావాలి? ఎంత యాక్షన్ కావాలో అంతే సమతుల్యాన్ని పాటించి సటిల్‌గా స్క్రీన్ పై కనిపించాడు. ఇక నాన్నమ్మగా జయసుధ పాత్ర అంతంత మాత్రమేగానే ఉన్నప్పటికీ.. స్క్రీన్ మీద కనిపించినంత సేపు ఆమె ప్రజెన్స్ బాగుంది. ఈ సినిమా కథను నడిపించే పాత్రలో నీలిమగా ఆనంది నటన బాగుంది. కేవలం గ్లామర్ పరంగానే కాకుండా ఆనంది పాత్రల స్వరూపాన్ని, సినిమా కథ దిశను మార్చే పాత్రలో ఒదిగిపోయింది. ఇక నారా రోహిత్ భార్య పాత్రలో పూర్ణిమగా దివ్య పిళ్లై ఎమోషనల్ కంటెంట్‌ను సినిమాకు అందించే విధంగా పెర్ఫార్మ్ చేశారు. వెన్నెల కిషోర్ కామెడీ పెద్దగా వర్క్ కాలేదు. సంపత్ రాజ్, శరత్, అజయ్, ఇతర పాత్రలు సినిమాలో గుర్తుంచుకొనే పాత్రల్లో కనిపించారు.

టెక్నికల్ అంశాల విషయానికి వస్తే.. ఈ సినిమాకు శ్రీ చరణ్ పాకాల మ్యూజిక్ ప్రధానమైన బలంగా మారింది. బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తోనే కాకుండా హీరోల ఇంట్రడక్షన్ సాంగ్ సంక్రాతి పాట, అలాగే వెన్నెల, గిచ్చు గిచ్చు సాంగ్ ఆడియో పరంగా ఫుల్ జోష్‌ను కలిగిస్తే.. తెర మీద అదే జోష్‌ను చూపించారు. ఇక ఈ సినిమాలో మంచి మాస్ యాక్షన్ ఎపిసోడ్స్ ఉన్నాయి. వాటితో గ్రామంలోని వాతవరణాన్ని హరి కె వేదాంతం చక్కగా, చాలా సహజంగా చిత్రీకరించాడు. కేకే రాధామోహన్ ఈ మూవీని రాజీ లేకుండా మంచి క్వాలిటీతో సినిమాను అందించారు. ప్రొడక్షన్ వాల్యూస్ హై స్టాండర్డ్‌లో ఉన్నాయి. కంటెంట్‌పై మరింత దృష్టిపెట్టి ఉంటే బెస్ట్ మాస్ యాక్షన్ మూవీ అయి ఉండేదనిపిస్తుంది. తమిళంలో సూపర్ హిట్ అయిన గరుడన్ సినిమాకు భైరవం రీమేక్. ఈ సినిమాలో అన్ని రకాలు ఎమోషన్స్ ఉంటాయి. కొన్ని చోట్ల భావోద్వేగాలు లోపించాయి. యాక్షన్ పార్ట్ సినిమా ఫ్లేవర్‌ను మార్చేసింది. పాటల బాగున్నప్పటికీ వాటి ప్లేస్ మెంట్ సరిగా లేకపోవడం వల్ల మంచి ఫ్లోలో వెలుతున్న స్టోరికి బ్రేకులు వేశాయా? అనిపిస్తుంది. ఈ సినిమా పక్కా మాస్ ఎంటర్‌టైనర్. బెల్లంకొండ శ్రీను, నారా రోహిత్, మనోజ్ మంచు ఫెర్ఫార్మెన్స్ ఈ సినిమాకు హైలెట్. కథ పరంగా పాత కథే.. కాకపోతే డిఫరెంట్‌గా చేయాలన్న ప్రయత్నం కొంత ట్రాక్ తప్పింది. టోటల్‌గా ఈ సినిమాను థియేటర్‌లో ఓసారి చూసేయొచ్చు అనేది నా అభిప్రాయం.




PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com